
# 227 ప్రభుత్వ భూమిలో..! నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..!


Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Transation Status Survey Number 227/ఆ/1/1/1/1/1/1/1/2 : Survey No/ Sub-division no is marked Prohibited for transaction. Please visit https://registration.telangana.gov.in/openProhibitedProperties.html. To get it deleted , Pl apply to Collector in TM 15 module of Dharani portal i.e. Application for grievance relating to land in prohibited property list. .


Statement of Encumbrance on Agricultural land with Survey number 227/ఆ/1/1/1/1/1/1/1/2 in village of Bahadurpalle Mandal of Gandimaisamma Dundigal District Medchal-Malkajigiri .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :డాక్టర్ రెడ్డీస బయో సైన్సెస్ లిమిటెడ్ Khata No : 60291 Survey No : 227/ఆ/1/1/1/1/1/1/1/2 Extent (Ac. Gts) : 32.0600 Passbook No : T06040050388 | 28/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రెడ్డీస బయో సైన్సెస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201079142 Original survey No - 227/ఆ/1/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 76.3600 Transacted Extent (Ac. Gts) - 32.0600 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 2 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 76.3600 Passbook No : | 22/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రెడ్డీస బయో సైన్సెస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201019203 Original survey No - 227/ఆ/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 83.3600 Transacted Extent (Ac. Gts) - 7.0000 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 3 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 83.3600 Passbook No : | 22/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రెడ్డీస బయో సైన్సెస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201079164 Original survey No - 227/ఆ/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 116.3500 Transacted Extent (Ac. Gts) - 32.3900 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 4 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1 Extent (Ac. Gts) : 116.3500 Passbook No : | 21/04/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) సునీల్ గుప్త (SUNIL GUPTA) (CL) | Transacted through DDMS Transaction No. : 2300034347 Original survey No - 227/ఆ/1/1/1/1 Original Extent (Ac. Gts) - 118.1000 Transacted Extent (Ac. Gts) - 1.1500 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |

దుండిగల్ ధరణీ రిజిస్ట్రేషన్‌ల ఈసీలు..



2024 నవంబర్ 25న తహశీల్దార్ నోటీసులు ఇచ్చిన షెడ్డుపై "ఫోటోషూట్" కూల్చివేతలు..


Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Statement of Encumbrance on Agricultural land with Survey number 227/ఆ/2/1/1/1/6 in village of Bahadurpalle Mandal of Gandimaisamma Dundigal District Medchal-Malkajigiri .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :కూసంపూడి రాకేష్ వర్మ Khata No : 60385 Survey No : 227/ఆ/2/1/1/1/6 Extent (Ac. Gts) : 0.0800 Passbook No : T06040050407 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) ఎం నాగరాజు(MANTHENA NAGA RAJU) కూసంపూడి రాకేష్ వర్మ(KUSAMPUDI RAKESH VARMA) కొడకండ్ల కమల్ కిశోర్ రెడ్డి(KODAKANDLA KAMAL KISHORE REDDY) జ్యోతి కలిదిండి(JYOTHI KALIDINDI) యం కల్యాణ్ చక్రవర్తి(MANTHINA KALYANA CHAKRAVARTHY) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300827955 Original survey No - 227/ఆ/2/1/1/1 Original Extent (Ac. Gts) - Transacted Extent (Ac. Gts) - Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 458/2023 |
| 2 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/ఆ/2/1/1/1 Extent (Ac. Gts) : 9.3300 Passbook No : T06040050400 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) మంతెన రవివర్మ రాజు(MANTHENA RAVI VARMA RAJU) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300842571 Original survey No - 227/ఆ/2/1/1 Original Extent (Ac. Gts) - Transacted Extent (Ac. Gts) - Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 457/2023 |
| 3 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/ఆ/2/1/1 Extent (Ac. Gts) : 10.3300 Passbook No : T06040050400 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) యం కల్యాణ్ చక్రవర్తి(MANTHINA KALYANA CHAKRAVARTHY) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300842747 Original survey No - 227/ఆ/2/1 Original Extent (Ac. Gts) - Transacted Extent (Ac. Gts) - Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 456/2023 |
| 4 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/ఆ/2/1 Extent (Ac. Gts) : 11.3300 Passbook No : T06040050400 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) మండాది కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్(MANDADI CONSTRUCTIONS PVT LTD) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300827340 Original survey No - 227/ఆ/2 Original Extent (Ac. Gts) - 13.3300 Transacted Extent (Ac. Gts) - 2.0000 Market Value - 29388240.00 | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 455/2023 |
| 5 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/ఆ/2 Extent (Ac. Gts) : 13.3300 Passbook No : T06040050400 | 11/10/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (CL) | Transacted through HOUSE_SITE Transaction No. : HS2300007611 Original survey No - 227/ఆ Original Extent (Ac. Gts) - 200.0000 Transacted Extent (Ac. Gts) - 13.3300 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |

This document has been generated from http://dharani.telangana.gov.in on : 15/04/2024 2:48 PM Page 1 of 2

Disclaimer – Above Encumbrance details are based on the transaction done in Dharani Portal from 29th Oct 2020 onwards.

దుండిగల్‌లో ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేసిన ఈసీలు..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం, బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా, నిర్ధారణతో నోటీసులు జారీచేసిన రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందా..?సుమారు రూ.2 వేలకోట్లు పైచిలుకు విలువైన ప్రభుత్వ ఆస్తులపై

**ఏదిఏమైనప్పటికీ రూ.2 వేలకోట్లు విలువైన సర్కారు జమీన్‌లో..! అధికారులు ఏ ఉద్దేశంతో ధరణీ రిజిస్ట్రేషన్‌లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేశారో..? ప్రభుత్వ స్థలంలపా సీసీరోడ్డు నిర్మాణానికి కలెక్టర్‌ని తప్పు దోవపట్టించి, రూ.60 లక్షలు ఎస్‌డిఎఫ్ నిధులు కేటాయించారో కానీ..!! కబ్జాదారుల సంకల్పం మాత్రం ప్రభుత్వ భూమిని సొంతం చేసుకోవడానికి ఎంతకైనా బరితెగిస్తున్నారని స్పష్టమవుతుంది.. ఈ వ్యవహారంలో అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల సాయంతో ధరణీ రిజిస్ట్రేషన్‌లు..! ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాది పాటు సాయినాథ్ సొసైటీ రిజిస్ట్రేషన్‌లు నిరంతర ప్రక్రియగా కొనసాగినా అధికారుల చర్యలు మొక్కుబడిగా ఉండటం పలు అనుమానాలకి తావిస్తోంది.. తస్మాత్ జాగ్రత్త..**

ఎందుకింత అలసత్వం..? 227 ప్రభుత్వ భూమిగా పేర్కొంటూనే..! ధరణీ రిజిస్ట్రేషన్‌లు ఎలా చేశారు..? ప్రభుత్వ స్థలంలోని సాయినాథ్ సొసైటీలో మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏడాది పాటు చేసిన రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను నియంత్రించడంలో మేడ్చల్ జిల్లా అధికారులు విఫలం అయ్యారు.. మరోవైపు సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడి హెూదాలో బొడ్డు రవిశంకర్ 2024 జనవరి 8న ప్రభుత్వ భూమి, సొసైటీ ఆధీనంలో ఉన్న 5 ప్లాట్‌లు రిజిస్ట్రేషన్ చేశాడని "పెన్ పవర్" దినపత్రికలో పలుమార్లు వార్తలు వచ్చినా..! క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదు..? తప్పు జరగ లేదా..? పెన్ పవర్ దినపత్రిక తప్పుగా రాసిందా..? సొసైటీ ఆధీనంలో ఉన్న మరో 2 ప్లాట్‌లు ఈమధ్యనే రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు, సభ్యుల నుండి విశ్వసనీయ సమాచారం.. ఇంత జరిగినా కలెక్టర్ కనీసం విచారణ జరిపించారా..? ఓ జిల్లా అధికారికి సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు అంత స్పెషల్ ఏంటి..? ఒకే సామాజిక వర్గం కావడమే ప్రధాన కారణమా..?




## తహశీల్దార్ నోటీసులు ఇచ్చిన షెడ్డుపై.. చర్యలు లేనట్టేనా..?

గత నవంబర్ 25న బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు, కంటైనర్‌ల తొలగింపు ప్రక్రియలో సవ్వంగానే ఉన్నప్పటికీ.. దుండిగల్ తహశీల్దార్ 2024 మే 7న నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుపై ఉదాసీనతతో వ్యవహరించడం పలు ఆరోపణలకు తావిస్తోంది.. అదేంటో కానీ, కంటైనర్‌లు తొలగించారు.. ఓ అక్రమ నిర్మాణాన్ని కూడా పూర్తిగా కూల్చివేశారు.. కానీ ఎమ్మార్వో నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు మాత్రం ఫోటోషూట్ చర్యలతో వెనుదిరిగారు.. ఓ మూలన కొద్దిగా డ్యామేజ్ చేసి సహకరించడం దేనికి సంకేతం..? అక్రమం అని తెలిసినా కబ్జాదారులకు రూ.60 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సీసీరోడ్డు వేశారు.. ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం ఏ అధికారి సహకారంతో చేపట్టారో, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే బాగుండేది..!



సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుకు.. అధికారిక నిధులు..ఫైల్‌ఫోటో..



ప్రభుత్వ స్థలంలో అక్రమ సీసీరోడ్లకు నేతల ప్రారంభోత్సవాలు.. ఫైల్‌ఫోటో

# వ్యవసాయ భూముల గుర్తింపుకు.. డేటా సేకరణ..

## జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు..





సర్వే నెంబర్‌లతో పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, సర్వేయర్ సునీత..

- జిపిఆర్ మ్యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించాలి వ్యవసాయానికి సరైనదా లేదా నిర్ధారించాలి..
- గ్రామాల వారీగా నిర్వహించే తనిఖీల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి డాటా ఎంట్రీ చేయాలి..
- అవసరమైన చోట సర్వేయర్‌ల ద్వారా సమాచారం సేకరించండి..
- లేఅవుట్లు,నాలా కన్వర్షన్ భూములు, ఇండస్ట్రీలకి, సంబంధించిన వివరాలను జాగ్రత్తగా సేకరించాలి..
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 16:** వ్యవసాయ భూముల గుర్తింపుకు క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయానికి యోగ్యమైన భూమియేనా కాదా అనేది కచ్చితంగా గుర్తించి, వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయించాలని కీసర తహసీల్దారును మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ఆదేశించారు.. గురువారం కీసర ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రామాలలో సర్వే నెంబర్‌ల వారిగా వ్యవసాయం, వ్యవసాయేతర భూములను గుర్తించి క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిపిఆర్ మ్యాప్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలనతో పర్యటన జరిపి వ్యవసాయానికి పనికి వస్తుందా లేదా అని కచ్చితంగా గుర్తించాలని తెలిపారు.. గ్రామాల వారీగా నిర్వహించే తనిఖీల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేసి డాటా ఎంట్రీకి ఇవ్వాలన్నారు.. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన జరగవలసిందేనని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.. అవసరమైన చోట సర్వేయర్‌ల ద్వారా సమాచారం సేకరించి లేఅవుట్‌లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీలకు సంబంధించిన వివరాలను జాగ్రత్తగా సేకరించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.. అనంతరం కలెక్టర్ మ్యాప్ ద్వారా చీర్యాల, గోధుమకుంట గ్రామాలకి సంబంధించిన సర్వే నెంబర్‌లు ద్వారా కలెక్టర్ పరిశీలించారు.. అవసరమైన సలహాలను, సూచనలను వివరించారు.



ఈ కార్యక్రమంలో 'లా ఆఫీసర్' చంద్రావతి, కీసర తహసీల్దార్ అశోక్ కుమార్, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కీసర తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష



# సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**బిఆర్ఎస్ కు చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి సీఎం పై ఫైర్ అయ్యారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా సీఎం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల కోసం పోరాడితే తనపై 28 కేసులు పెట్టారని కరీంనగర్ లో స్పష్టం చేశారు. పీడీ యాక్ట్ అమలు చేయాలనుకుంటే ముందుగా చీటింగ్, ల్యాండ్ కబ్జా లాంటి 82 కేసులున్న సీఎం రేవంత్ రెడ్డి పై పీడి యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసులకు భయపడమని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్ రేస్ తో 700 కోట్ల లాభం తెలంగాణ కు వచ్చిందని నెల్సన్ సర్వే తేల్చిందన్నారు. పిచ్చి ఆలోచనలతో సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో చిప్పకూడు తిన్నాడని మిగతా వారికి తినిపించాలనే లక్ష్యంగా అక్రమ కేసులు పెట్టిస్తున్నాడని ఆరోపించారు. బిఆర్ఎస్ బట్టలు విప్పుతా అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెచ్చగొట్టడంతోనే నీది ఏ పార్టీ అని అడిగానని తెలిపారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళితే నిలదీయండి.. రాళ్ళతో కొట్టండని రేవంత్ రెడ్డే నేర్పించారని, ఆయన చెప్పినట్లు రాళ్ళతో కొట్టకుండా ప్రశ్నిస్తే..ఎమ్మెల్యే లు సంజయ్ తో పాటు కవ్వంపల్లి సత్యనారాయణ, రాజ్ ఠాకూర్ దాడి చేశారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బెదిరించారని చెప్పారు. వాళ్లపై ఫిర్యాదు చేస్తే తన పిర్యాదు ను పట్టించుకోవడం లేదన్నారు.

# ఈనెల 26 నుండి రైతు భరోసా.. ఎకరానికి రూ.6 వేలు..

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..








**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 16:** ఈనెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు పరుస్తుందని తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.. జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ.6 వేలు రైతు భరోసా, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లున ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు పరుస్తుందని ఆయన అన్నారు.. గురువారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలో పర్యటించిన మహేందర్ రెడ్డి రూ.44 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.. అంతకంటే ముందు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డితో పాటు ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వజ్రేష్ యాదవ్‌తో కలిసి కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. రూ.38 కోట్లు అమృత్ పథకం నిధులతో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6 కోట్ల నిధులతో అంతర్గత సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, రూ. 25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె పలు అభివృద్ధి పనులకు చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ఎకరాకు రూ.6 వేలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నా మనీ మహేందర్ రెడ్డి అన్నారు.. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్నాయని మహేందర్ రెడ్డి వెల్లడించారు..

- మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రూ.44 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు మహేందర్‌రెడ్డి శంకుస్థాపన..
- మాజీమంత్రి దివంగత నేత జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు.
- ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే మల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక పాల్గొన్నారు..

---

# ఏడుపాయల ఆలయం వద్ద..ప్లాస్టిక్ నివారణపై రవీందర్ ముదిరాజ్..



ఏడుపాయల ఆలయ అధికారులకి మోదుగు ఆకుల విస్తరాకులు అందజేస్తున్న రవీందర్ ముదిరాజ్..







- మోదుగు ఆకులతో చేసిన విస్తరాకులనే వాడాలని వ్యాపారస్తులకు సూచన..
- ప్లాస్టిక్ విస్తరాకులు నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలని రవీందర్ విజ్ఞప్తి..
- ఆలయ అధికారులకి పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ వినతిపత్రం..
- స్పందించిన ఆలయ ఈఓ.. స్థానిక నాయకులతో చర్చించి ప్లాస్టిక్‌పై చర్యలు తీసుకుంటామని హామీ.

**మెదక్, పెన్ పవర్, జనవరి 16:** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ దేవస్థానం వద్ద ప్లాస్టిక్ ఇస్తరాకులు నియంత్రణకు.. పర్యావరణ వేత్త సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.. ఏడుపాయలకు వచ్చే భక్తులకు స్థానిక వ్యాపారస్తులు విషపూరితమైన ప్లాస్టిక్ ఇస్తార్‌లను ఇచ్చి పర్యావరణాన్ని పాడు చేస్తున్నారని..!భక్తుల ఆరోగ్యాలు చెడగొడుతున్నారని..!ఈ విషయంపై స్థానికంగా ఉండే జూనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు.. మోదుగు ఆకులు, అరటి ఆకులతో ఇస్తరాకులను షాపుల్లో విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని రవీందర్ ముదిరాజ్ కోరారు.. లేనిచో స్టీల్ ప్లేట్లు, పింగాని ప్లేట్లు మాత్రమే వాడకంలోకి తీసుకురావాలని వినతిపత్రం అందజేశారు..ఆలయ ఈఓ స్పందిస్తూ స్థానిక నాయకులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు రవీందర్ ముదిరాజ్ తెలిపారు.. డ్యాం వద్ద ఈతరాణి వారు ఎంతో మంది మరణిస్తున్నారని దానికి ఒక బ్యానర్ ఏర్పాటు చేసి ఈతరాని వారు నీటిలో దిగరాదని ఈత ఒక సాధనంగా గుర్తించే విమగా, అక్కడ బ్యానర్‌లు ఏర్పాటు చేయాల్సిందిగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానికంగా, నాయకులతోపాటు రవి యాదవ్, రాములు ముదిరాజ్, యోగేష్, శంకర్, పాల్గొన్నారు

# స్క్రాప్ దొంగల ముఠా అరెస్టు..





- జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ప్రెస్‌మీట్..
- సుభాష్ నగర్‌లోని ఓ స్క్రాప్ గోడౌన్‌లో ట్రక్కుతో సహా రాగి(కాపర్) స్క్రాప్ దొంగిలించిన కేసు..
- సాంకేతిక పరిజ్ఞానంతో 5 గురు నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్..
- నిందితుల నుండి రూ.18.64 లక్షల విలువైన నగదుతో పాటు వాహనాలు, కాపర్,ఫోన్‌లు స్వాధీనం ..

**జీడిమెట్ల,పెన్ పవర్, జనవరి 16:** స్క్రాప్ దొంగతనం కేసులో జీడిమెట్ల పోలీసులు, సీసీఎస్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన కేసులో..జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ పత్రికా సమావేశం నిర్వహించారు.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి సుభాష్ నగర్‌లోని ఓ స్క్రాప్ గోడౌన్‌లో ట్రక్కుతో సహా రాగి(కాపర్) స్క్రాప్ ను దొంగిలించిన కేసును బాలానగర్ సీసీఎస్, జీడిమెట్ల పోలీసులు సంయుక్తంగా ఛేదించారు.. ఈ నెల 11వ తేదీన ఫిర్యాదు దారుడు స్క్రాప్ బిజినెస్ చేసే గోపిరెడ్డి బాలకృష్ణ, ట్రక్కుతో సహా కాపర్ స్క్రాప్ అపహరించారని పోలీసులకు పిర్యాదు చేశాడు.. దీంతో ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన జీడిమెట్ల పోలీసులు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు..

నిందితులు
1) సయ్యద్ ఫిరోజ్ 2) మహమ్మద్ ఆలం
3) అస్లాం ఖాన్4) మహమ్మద్ గఫూర్
మరొకరు సోహైల్ పరారీలో ఉన్నట్లు

వీరిపై గతంలో హయత్ నగర్,పంజాగుట్టలో సైతం దొంగ తనం కేసులు ఉన్నట్లు బాలానగర్ డి.సి.పి సురేష్ కుమార్ తెలిపారు.. సాంకేతిక పరిజ్ఞానంతో 5 గురు నిందితులను గుర్తించిన పోలీసులు, షాపూర్ నగర్‌లో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా పాతనేరస్థులుగా తేల్చినట్లు డీసీపీ తెలిపారు.. వారి వద్ద నుండి రూ.7.64 లక్షల నగదు. రూ.7లక్షల విలువ గల ఒక టన్ను కాపర్ స్క్రాప్. 3 సెల్‌ఫోన్‌లు, 2 అశోక్ లైలాండ్ ట్రక్కులు(విలువ 4లక్షలు) స్వాదీనం చేసుకున్నారు.. వాటి విలువ మొత్తం రూ. 18.64 లక్షలు ఉండవచ్చని అంచనా వేశారు..



# ఎవరీ దయానాయక్.. సైఫ్ అలీఖాన్ ఇంటికి ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ ఎందుకెళ్లారు..?




**హైదరాబాద్ పెన్ పవర్:**దయానాయక్.. దయానాయక్.. ఈ పేరు ఇప్పుడు దేశంలో మారుమోగుతోంది. ఈ పేరు ముంబైకి కొత్తకాదు.. అండర్ వరల్డ్ డాన్స్ కు పరిచయం చేయాల్సిన పేరు కూడా కాదు.. అయినా మరోసారి ఈ దయానాయక్ హైలెట్ అయిపోయారు. దీనికి కారణం లేకపోలేదు. ముంబైలోని యాక్టర్ సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడి.. అతనిపై కత్తితో దాడి చేసిన తర్వాత.. ఊహించని విధంగా ఈ దయానాయక్.. సైఫ్ అలీఖాన్ ఇంటికి రావటమే చర్చనీయాంశం అయ్యింది.

సైఫ్ అలీఖాన్ పై దాడి ఘటనను మహారాష్ట్ర సర్కార్ సీరియస్ గా తీసుకున్నది. ఈ క్రమంలోనే విచారణ మొదలుపెట్టేసింది. ఊహించని విధంగా.. 2025, జనవరి 16వ తేదీ మధ్యాహ్నం దయానాయక్ సైఫ్ ఇంటికి వచ్చారు. చాలా సేపు ఇంట్లో తిరిగారు. అక్కడ ఉన్న సిబ్బందిని ప్రశ్నించాడు. విచారణ చేస్తున్న పోలీసు అధికారుల నుంచి వివరాలు సేకరించారు దయానాయక్. ఇంతకీ ఎవరీ దయానాయక్ అంటారా.. ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్. 1990లో చోటారాజన్ గ్యాంగ్ లోని ఇద్దరిని ముంబై సిటీ నడిబొడ్డున ఎన్ కౌంటర్ చేశారు. అప్పుడు మొదలైంది దయానాయక్ ప్రస్తానం.. ఆ తర్వాత ఏకంగా 80 ఎన్ కౌంటర్స్ చేశారు. అండర్ వరల్డ్ లావాదేవీలు, హత్యలు, సుపారీలపై అతనికి ఉన్న నెట్ వర్క్ వల్లే ఇది సాధ్యం అయ్యింది అంటారు. దయానాయక్ ఎన్ కౌంటర్ల తర్వాత ముంబైలో అండర్ వరల్డ్ యాక్టివిటిస్ చాలా వరకు తగ్గాయి అని చెబుతారు.

చాలా చాలా రోజుల తర్వాత దయానాయక్ మళ్లీ మీడియా కంట పడ్డారు. సైఫ్ అలీఖాన్ ఇంటికి రావటం చూస్తుంటే.. ఈ దాడి వెనక అండర్ వరల్డ్ మాఫియా హస్తం ఉందా అనే అనుమానాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సైఫ్ అలీఖాన్ పై దాడి వెనక అండర్ వరల్డ్ మాఫియా హస్తం ఉండే ఉంటుందనే అనుమానాలు.. దయానాయక్ ఎంట్రీ తర్వాత జోరందుకున్నాయి. ఇక దయానాయక్ వచ్చిన ఎంక్వయిరీ విధానం, ప్రశ్నించిన విధానం.. అతని స్టయిల్ అన్ని చూసిన తర్వాత ముంబై మీడియాలోనూ ఇలాంటి డౌట్స్ చాలా చాలా రావటంతోపాటు.. దయానాయక్ ఎంట్రీ ఎందుకు.. ఏం జరిగింది అనే ప్రశ్నలు తలెత్తాయి.

## ఆ 10 మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోరుతూ పిటిషన్
- స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్న బీఆర్ఎస్
- నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని విజ్ఞప్తి




**హైదరాబాద్ పెన్ పవర్:**గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఆ పిటిషన్‌లో కోరింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికీ స్పీకర్ ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదని అందులో పేర్కొన్నారు. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ని దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ విషయమై హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వెళ్లింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని తెలిపింది. ఈ సందర్భంగా గతంలో కేశం మేఘచంద్ర కేసులో ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ ప్రస్తావించింది. ఈ కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరింది. స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘచంద్ర కేసులో ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ ప్రస్తావించింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

## అంతా ఆఫీసర్లకే తెలుసు: ఈడీ ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం

**విదేశీమారకం బదిలీపై ప్రశ్నలు**

**బ్యాంక్ టు బ్యాంక్ లావాదేవీలే జరిగాయంటున్న కేటీఆర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి కేటీఆర్‌ను ఫార్ములా ఈ రేస్ కేసులో ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు ఆయన విచారణ ప్రారంభమైంది. మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల మధ్య లంచ్ బ్రేక్ ఇచ్చిన ఆఫీసర్లు ఆ తర్వాత విచారణ ప్రారంభించారు. ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు తనకేం తెలియదని, అంతా అధికారులకే తెలుసునని సమాధానం చెబుతున్నట్టు తెలుస్తోంది. విదేశీ సంస్థలకు రూ. 45 కోట్లను ఎందుకు బదిలీ చేశారన్న ప్రశ్నకు తనకు తెలియదని చెప్పారని సమాచారం. బ్యాంకర్లు ఆ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే సమస్య ఇంత దాకా వచ్చేది కాదని చెబుతున్నారని తెలుస్తోంది. బ్యాంక్-టు- బ్యాంక్ లావాదేవీలు జరిగాయని చెప్పారని సమాచారం. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాలేదని, ప్రతి రూపాయికి క్లియర్ గా లెక్క ఉందని చెప్పినట్టు సమాచారం.

# అమ్మను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బిడ్డలే బస్‌స్టేషన్‌లో వదిలేస్తారా?: సజ్జనార్

- వికారాబాద్ బస్టాండ్‌లో వృద్ధురాలిని వదిలి వెళ్లిన కొడుకులు
- ఈ కథనాన్ని ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సజ్జనార్
- మీ పిల్లలు మిమ్మల్నీ ఇలాగే బస్టాండ్‌లో వదిలేస్తే ఎలా ఉంటుందని ప్రశ్న



**హైదరాబాద్ పెన్ పవర్:**అమ్మను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కన్నబిడ్డలే బస్‌స్టేషన్‌లో వదిలేయడం అమానవీయమని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. వికారాబాద్ బస్టాండ్‌లో సోమవారం రాత్రి ఓ వృద్ధురాలిని కొడుకులు వదిలేసి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వార్త పత్రికల్లో వచ్చింది. డిపో సిబ్బంది ఆ వృద్ధురాలి పట్ల మానవత్వం చూపించారు. ఆమెకు భోజనం పెట్టించి... పోలీసుల సహకారంతో కొంపల్లి అనాథ ఆశ్రమానికి తరలించారు. ఈ కథనాన్ని ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సజ్జనార్ స్పందించారు. జీవిత చరమాంకంలో ఆ కన్నపేగుకు కనీసం తోడుగా ఉండలేరా? ఇదేం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థంతో బంధాలు, అనుబంధాలను సమాధి చేస్తూ... ఏం సాధిస్తారని ప్రశ్నించారు. పేగు తెంచుకొని పుట్టిన కొడుకులే తల్లిదండ్రులను పట్టించుకోకుండా కర్కశంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. రేపు మీ పిల్లలు మిమ్మల్ని ఇలాగే బస్ స్టేషన్‌లో వదిలేసి వెళితే ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండని ప్రశ్నించారు. కన్నవాళ్ల నుంచి ఆస్తులు కావాలి... కానీ కన్నవారు మాత్రం అవసరం లేదనే భావన సమాజానికి శ్రేయస్కరం కాదని హితవు పలికారు. వృద్ధురాలి బాధను చూసి చలించిపోయి మానవత్వంతో చేరదీసిన వికారాబాద్ డిపో ఆర్టీసీ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

# రేవంత్ కు ఏం తెలుసు?... అదొక లొట్టపీసు కేసు: కౌశిక్ రెడ్డి

- కేటీఆర్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అన్న కౌశిక్ రెడ్డి
- టెస్లా కంపెనీని తెలంగాణకు తీసుకు రావడమే కేటీఆర్ లక్ష్యమని వ్యాఖ్య
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే తమపై కేసులు పెడుతున్నారా? అని ప్రశ్న




**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై పనికట్టుకుని కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారంలో అక్రమ కేసు పెట్టారని అన్నారు. కారు రేసు విషయంలో అవినీతి ఎక్కడుందని ప్రశ్నించారు. రుణమాఫీ గురించి ప్రశ్నించినందుకు, తులం బంగారం ఇస్తామన్న దానిపై ప్రశ్నించినందుకు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రశ్నించినందుకు కేసులు పెడుతున్నారా? అని ప్రశ్నించారు.

కేటీఆర్ పై పెట్టిన కేసు ఒక లొట్టపీసు కేసు అని కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ-రేసు కోసం వివిధ రాష్ట్రాల మధ్య తీవ్ర పోటీ ఉందని... అలాంటి పోటీని తట్టుకుని కేటీఆర్ తెలంగాణకు తీసుకొస్తే... రేవంత్ రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. టెస్లా కంపెనీని తెలంగాణకు తీసుకురావడమే కేటీఆర్ లక్ష్యమని... అందుకే కారు రేసును రాష్ట్రానికి తీసుకొచ్చారని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పోతే... రాష్ట్రంలో 60 లక్షల మంది కేసీఆర్ లు తయారవుతారని చెప్పారు. కరీంనగర్ సమావేశంలో తాను ఆర్డీవో గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని... కానీ తనపై ఆరుగురితో కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఖమ్మంలో హరీశ్ రావుపై దాడి జరిగితే కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన బీ ఫామ్ పై గెలిచిని ఎమ్మెల్యే సంజయ్ ను నిలదీస్తే తప్పేముందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ తరపున గెలిచి... బీఆర్ఎస్ నే తిడితే తాను ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ బొమ్మ లేకుండా సంజయ్ కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవలేడని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అని... రేవంత్ కు ఏమి తెలుసని ప్రశ్నించారు. రేసు విషయంలో మంత్రిగా కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారని... ప్రొసీజర్ తో ఆయనకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. కేసులకు తాము భయపడమని, చట్ట ప్రకారం ఎదుర్కొంటామని చెప్పారు.

# ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏస్ నెక్స్ట్ జెన్‌కు ఏసీబీ నోటీసులు

## ఈ-రేస్ కేసులో తొలి ప్రమోటర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్

## ఈ నెల 18న విచారణకు హాజరు కావాలని ఆదేశం

## ఇప్పటికే కేటీఆర్ సహా పలువురిని విచారించిన ఏసీబీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్ములా ఈ-రేస్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రేస్ నిర్వహణలో తొలి ప్రమోటర్ ఏస్ నెక్స్ట్ జెన్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 18న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ విచారించింది. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందం ప్రకారం సీజన్ 9, 10, 11, 12 రేస్‌ల నిర్వహణ ఖర్చులను ఏస్ నెక్స్ట్ జెన్ భరించాలి. హైదరాబాద్‌లో 2023 ఫిబ్రవరిలో సీజన్ -9 రేస్ జరిగింది. 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన సీజన్-10 రేస్ కోసం ఫార్ములా ఈ-రేస్ ఆపరేషన్స్ సంస్థకు 2023 మే నెలలో 50 శాతం సొమ్ము అంటే రూ.90 కోట్లు చెల్లించవలసి ఉన్నప్పటికీ ఏస్ నెక్స్ట్ జెన్ ముందుకు రాలేదు. సీజన్-9తోనే తమకు నష్టం వాటిల్లిందంటూ చేతులెత్తేసింది.

దీంతో ప్రమోటర్ పాత్రను హెచ్ఎండీఏ పోషించాలని నాటి మంత్రి కేటీఆర్ ఆదేశించారు. దీంతో 2023 అక్టోబర్ నెలలో రూ.45.71 కోట్లను ఎఫ్ఈఓకు హెచ్ఎండీఏ బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు వివాదానికి కారణమైంది. బాధ్యతల నుంచి తప్పుకున్న ఏస్ నెక్స్ట్ జెన్ మీద ఎలాంటి చర్య తీసుకోకపోవడంపై ఏసీబీ ఆరా తీస్తోంది.

# ఒక్క ఘటనతో అలా ఎలా అంటావ్..? సైఫ్ అలీఖాన్ ఘటనపై ఫడ్నవీస్, కేజ్రీవాల్ మధ్య డైలాగ్ వార్




**హైదరాబాద్ పెన్ పవర్:** బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ముంబైలో సెలబ్రిటీలకు నిలయమైన బాంద్రాలో ఉన్న తన నివాసంలో సైఫ్ అలీఖాన్ పై గుర్తు తెలియని నిందితుడు కత్తితో ఎటాక్ చేశాడు. బుధవారం (జనవరి 15) అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో సైఫ్ అలీఖాన్ తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు సైఫ్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తి పోట్లకు గురైనట్లు లీలావతి ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్‌పై దాడి వార్తతో బాలీవుడ్ ఒక్కసారిగా షేక్ అయ్యింది. అత్యంత సెక్యూరిటీ ఉండే బాంద్రాలో ఏకంగా ఇంట్లోకి చొరబడి సైఫ్ అలీఖాన్ పై నిందితుడి దాడి చేయడంతో బీ టౌన్ యాక్టర్లలో దెబ్బకు భయం పుట్టుకుంది. ఈ ఘటనతో ముంబైలో సెలబ్రిటీల భద్రతపై మరోసారి సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే సైఫ్ అలీఖాన్ దాడి ఘటనపై స్పందించిన ఆప్, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ (శరద్) వర్గాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. మహారాష్ట్రలో లా అండ్ ఆర్డర్ లేదని అదుపులో లేదని.. ఏకంగా సెలబ్రిటీలపైనే దాడులు జరిగితే.. ఇంకా సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు.

సైఫ్ అలీఖాన్ ఇన్సిడెంట్‌పై ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందిస్తూ.. "గతంలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌పై దాడి జరిగింది. ఇటీవల మాజీ మంత్రి బాబా సిద్దిఖీని దుండగులు కాల్చి చంపారు. ఇంత పెద్ద సెలబ్రిటీలకు ప్రభుత్వం భద్రత కల్పించలేకపోతే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి..? డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన, భద్రతను అందించదు" అని విమర్శలు గుప్పించారు. సెలబ్రిటీలకు ముంబై సేఫెస్ట్ ప్లేస్ కాదని అన్నారు.

కేజ్రీవాల్ వ్యాఖ్యలకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కౌంటర్ ఇచ్చారు. గురువారం (జనవరి 16) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని.. సెలబ్రిటీలపై దాడి ఘటనలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. అయితే.. ఈ ఒక్క సంఘటన ఆధారంగా ముంబైని సురక్షిత నగరం కాదు అనడం సరికాదని అన్నారు. భారతదేశంలోని అన్ని మెగా సిటీలలో ముంబై అత్యంత సురక్షితమైన నగరమని కేజ్రీవాల్ కామెంట్స్ కు దేవేంద్ర ఫడ్నవిస్ కౌంటర్ ఇచ్చారు.

# చంద్రగిరి డిఎస్పీని కలిసిన మంచు మనోజ్

**హైదరాబాద్ పెన్ పవర్:** నటుడు మంచు మనోజ్ చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. నిన్న జరిగిన పరిణామాల నేపథ్యంలో డీఎస్పీని కలిశారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీకి తాను వెళ్లినప్పుడు చోటుచేసుకున్న పరిణామాలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తనతో పాటు తన భార్య మౌనికపైనా గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఇంటిలోకి తనను ఎందుకు అనుమతించడం లేదని పోలీసు అధికారులను ప్రశ్నించారు. శాంతిభద్రతల దృష్ట్యా తిరుపతి వదిలి వెళ్లాలని పోలీసులు ఆయనకు సూచించారు. తిరుపతిలో మోహన్‌బాబు యూనివర్సిటీ దగ్గర జరిగిన ఘటనపై మంచు మనోజ్ స్పందించారు. గొడవలు సృష్టించడం తన ఉద్దేశం కాదన్నారు. తమ ఫ్యాన్స్ ఏర్పాటు చేసిన బ్యానర్లు తీసేయడం, వారిని బెదిరించడంతోనే వివాదం జరిగిందని చెప్పారు. రెండు రోజులుగా అక్కడే ఉన్న తమను సంక్రాంతి జరుపుకోకుండా చేశారని ఆరోపించారు. ఇక.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ఎలాంటి ఫ్యామిలీ విషయాలు చర్చించలేదని తెలిపారు. అలాగే.. తనకు హెల్ప్ చేయాలని కూడా ఎవరినీ అడగలేదన్నారు మంచు మనోజ్. తాజాగా తనపై, తన భార్య మౌనికపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడులకు పాల్పడ్డారంటూ చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో మంచు మనోజ్ గురువారం కంప్లైంట్ చేశారు. ఈ సందర్భంగా.. శాంతి భద్రతల దృష్ట్యా తిరుపతి నుంచి వెళ్లిపోవాలని మనోజ్‌కు పోలీసులు సూచించారు.

# పత్తి మార్కెట్ లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం పత్తి మార్కెట్‌లో రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వేల సంఖ్యలో ఉన్న పత్తి బస్తాలు కాలిపోతున్నాయి. మార్కెట్ సిబ్బంది అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించింది. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను ఆర్పేందుకు యత్నిస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడడంతో మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# తిరుపతిలో క్రికెటర్ నితిష్ కుమార్ సందడి

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతిలో భారత యువ క్రికెటర్ నితీశ్‌కుమార్ రెడ్డి సందడి చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఛైర్మన్ విజయ్ ఆహ్వానం మేరకు తిరుపతిలోని క్రికెట్ క్రీడాకారులు, అభిమానులతో ఆయన ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సాధించడం మంచి అనుభూతినిచ్చిందన్నారు. రానున్న టీ20 సిరీస్ కోసం అదే ఉత్సాహంతో సిద్ధమవుతున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి మరింత మంది క్రీడాకారులు రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. విరాట్ కోహ్లీ నుంచి తాను స్ఫూర్తి పొందినట్లు తెలిపారు.

# శంకర్ పల్లి మున్సిపల్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హైదరాబాద్ పెన్ పవర్:** శంకర్పల్లి మున్సిపల్ నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులను శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆయనతో పాటు ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... 32 కోట్ల 47 లక్షల రూపాయలతో నీటి సరఫరా అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడం శంకర్పల్లిలోని అభివృద్ధి కార్యక్రమాలకు ముందంజగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శంకర్పల్లి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాస్తవాలనే నివేదించండి?

### మా మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయండి. మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోండి. నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలి. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని అన్నారు. శాఖపరంగా వాస్తవాలనే నివేదించండి. మా మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు. అధికారులు, అమాత్యులు వేరు వేరు కాదు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు. మీ కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను పరిష్కరించండి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. రూ. 300 కోట్ల నరేగా బిల్లులను నిన్న విడుదల చేశాం. మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను విడుదల చేశాం. పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్లైన్ లో పరిష్కరించే విధానాన్ని అవలంబించండని అన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ధర్మ కర్తలు ఎన్నిక....

**హైదరాబాద్ పెన్ పవర్:** కురిచేడు లో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ధర్మకర్తల ఎంపిక గురువారం నిర్వహించడం జరిగింది మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘీ యులు మరియు ఆ దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు యొక్క సర్వసభ సమావేశం జరిగింది. ఇందులో ఆ దేవాలయానికి ప్రథమ ధర్మకర్తగా మైలోజీ పరబ్రహ్మాచారిని, ద్వితీయ ధర్మకర్తగా పెసరపాటి చిన్న శంకరయ్య చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సామంతపూడి వీర బ్రహ్మాచారి, బంగారు వీర బ్రహ్మాచారి, జూపూడి గురుకాంతా చారి క్రిష్టిపాటి వెంకటరత్నాచారి పత్తిపాటి అల్లూరయ్య చారి నందిపల్లి శివయ్య చారి ఉప్పులూరి గోపి చెరువుగట్టు నాగరాజు కనుమల కాలువ కొండలు పవన్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు

## చిరుత సంచారం కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో చిరుత సంచారం కలకలం రేపింది. దీంతో బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం, గోపాలపురం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అప్పస్వామి అనే రైతు అరటి తోటలోకి చిరుత పరుగులు తీయడం చూశామని గ్రామంలోని కొంత మంది యువకులు తెలిపారు. దీనిపై సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు రైతులు వారికి తెలిపారు. ఈ క్రమంలోనే అటవీశాఖ అధికారులు చిరుత అడుగులను పరిశీలిస్తున్నారు. స్థానికులు పొలాల్లోకి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయం అందరికీ తెలిసేలా డబ్బు చాటింపు వేయించారు. సాయంత్రం ఆరు దాటిన తర్వాత ప్రజలు బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. చిరుత గురించి ఏదైనా విషయం తెలిస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని సూచించారు.

## ఈ నెల 18 వ మైదుకూరులో సీఎం చంద్రబాబు పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** యాంకర్ ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీన జిల్లా పర్యటన నేపద్యంలో అదికారులు ఏర్పాట్లుపై దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అదికారులతో పర్యావేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18న మైదుకూరు కు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

# నాలుగు పథకాలపై జిల్లా కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన వివరాలు లబ్ధిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏ విధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు. రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా, పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్ధిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. ఇప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర కీలకం: సీఎం రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ఇవాళ దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి. ఈ సందర్భంగా ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు. సూదిని జైపాల్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, మాడుగులలో జన్మించారు. 18 నెలల వయస్సులోనే పోలియో వ్యాధి కారణంగా వైకల్యానికి గురయ్యారు. జైపాల్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎమ్ఏ పట్టా పొందాడు. నీతి, నిజాయితీ ఆయన సొంతం. అవినీతి మరక అంటని గొప్ప నాయకుడు. అందుకే రాజకీయాల్లో అలుపెరగని యోధుడిగా ఆయన ప్రస్థానం కొనసాగింది. పార్టీలకు అతీతంగా నేతలతో చనువు పెంచుకున్న, ప్రేమను పంచుకున్న మహా గొప్ప లీడర్ జైపాల్ రెడ్డి అంటే అతిశయోక్తి కాదేమో. కాంగ్రెస్ పార్టీతో పొలిటికల్ కెరీర్ ప్రారంభించిన జైపాల్ రెడ్డి.. ఎమర్జెన్సీ సమయంలో కొన్ని కారణాలతో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి జనతా పార్టీలో చేరారు. జైపాల్ రెడ్డి 1969 నుంచి 1984 వరకు నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అయిన జైపాల్ రెడ్డి.. అత్యవసర పరిస్థి?తిని వ్యతిరేకించి తర్వాత బీజేపీ చేరారు. ఆయన పార్లమెంట్కు మొదటిసారిగా 1984లో మహబూబ్నగర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. తర్వాత కాంగ్రెస్ అభ్యర్థిగా 1999, 2004లో మిర్యాల గూడ నియోజకవర్గం నుంచి రెండు సార్లు పార్లమెంట్కు ఎన్నికయ్యారు. రాజ్యసభ సభ్యునిగా 1999, 1996లో ఎన్నికయ్యారు. 1991–92లో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. రెండు సార్లు సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పని చేశారు. 1998లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం కూడా అందుకున్నారు.

నీతి, నిజాయితీకి మారుపేరు జైపాల్ రెడ్డి

మాజీ మంత్రి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు జైపాల్ రెడ్డి పట్ల చాలా గౌరవం ఉండేదన్నారు. నిజాయతీ, నిఖార్సైన నాయకుడు జైపాల్ రెడ్డి అని చెప్పారు. ఆయనతో తనకు చాలా మంచి రిలేషన్ షిప్ ఉండదేని.. చాలా విషయాల్లో తాము విభేదించుకునేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. తను జైపాల్ రెడ్డి జూనియర్ కావడంతో చాలా విషయాలు తెలుసుకునే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని.. ఆయనకు తన కుటుంబం తరపున ఘన నివాళులు చెప్పారు. దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వినోద్ కుమార్, మందుల సామెల్ సహా కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్లో ఆయన పోషించిన పాత్ర గొప్పదని కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి చెప్పారు. తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డి కీలకమైందని ఎమ్మెల్యే వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా జైపాల్ రెడ్డికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. జైపాల్ రెడ్డి చేవెళ్ల ప్రాంతాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వారు చూపించిన మార్గంలో నడవడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రజలు జైపాల్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో మరచిపోరని చెప్పారు. తమ ప్రాంతంలో ఉన్నా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన టైంలో జైపాల్ రెడ్డి కేంద్ర కేబినెట్ మంత్రిగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ఆయన పేరు పెట్టడం సంతోషకరకంగా భావిస్తున్నట్లు చెప్పారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కొనియాడారు. ప్రస్తుత రాజకీయ నాయకులు జైపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరముందని చెప్పారు.